క్లుప్తంగా

ప్రతిభకు అనుకూలంగా ప్రోత్సహించాలి


ప్రదర్శనలను తిలకిస్తున్న డీఈవో అశోక్

నిజామాబాద్ అర్బన్: విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు వారి మేధస్సుకు నిదర్శనమని, అవి భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని డీఈవో అశోక్ అన్నారు. మంగళవారం కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో టెట్రో నిక కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. విద్యార్థులను వారి ప్రతిభకు అనుకూలంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సీహెచ్ తేజస్విని మాట్లాడుతూ.. ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా సాంకేతిక పరమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ విజయలక్ష్మి, డైరెక్టర్ రజినీకాంత్, రామోజీరావు, ప్రిన్సిపాల్ నటరాజ్, కోఆర్డినేటర్లు శ్రీలత, సదానంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం నాయకులు డీఈవో అశోక్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ.. పరీక్షలు ముగియకముందే అనుమతులేని పాఠశాలలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ వీటిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విలీన సభను విజయవంతం చేయాలి



సిరికొండ: జీపీ వర్కర్స్ యూనియన్ విలీన సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసు కోరారు. మండల కేంద్రంలో విలీన సభ వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో ఈ నెల 27న నిర్వహించే విలీన సభకు జిల్లాలోని పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర్, శివరాం, వెంకటి, పోశెట్టి, గంగయ్య, లక్ష్మణ్, సుధాకర్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

రచయితల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సతీశ్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్ : రచయితల సంక్షేమం కోసం సంఘాన్ని ఏర్పాటు చేయాలని సామజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద రచయితలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రేమ్‌లాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.25.66 లక్షలకు స్లాటర్‌హౌస్ వేలం

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్లాటర్‌హౌస్ (పశువుల వధశాల)కు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో వేలం చేపట్టారు. ఈ వేలంలో మహ్మద్ ఖురేషీ రూ.25లక్షల66వేలకు స్లాటర్‌హౌస్‌ను దక్కించుకున్నారు. తైబజార్, మాంసం వధశాలకు బహిరంగ వేలం నిర్వహించలేదు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖాదీర్‌పాషా, శానిటరీ సూపర్‌వైజర్ సాజిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ట్రాక్ హార్వెస్టర్ యూనియన్ సభ్యులు రూ. పది వేల ఆర్థికసాయం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు రొండ్ల గోవర్ధన్‌రెడ్డి, సునుగురు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా రోడ్ల ఆక్రమణ

- రహదారులపైనే తోపుడు బండ్లు, వాహనాల పార్కింగ్
- పట్టించుకోని మున్సిపల్, పోలీస్ శాఖ
- ఇబ్బందుల్లో ప్రజలు, వాహనదారులు


ఖలీల్‌వాడిలో ఓ స్కానింగ్ సెంటర్ వద్ద..


జీజీహెచ్ వద్ద రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు

ఖలీల్‌వాడి : నగరంలోని రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రధాన రోడ్లపై తోపుడు బండ్లు ఎక్కువగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. బస్టాండ్, ఖలీల్‌వాడి, ఇతర ప్రధాన ప్రాంతాల్లో తోపుడు బండ్లు, వాహనాల పార్కింగ్‌తో సగం రోడ్డు కనిపించకుండా పోతోంది. ప్రస్తుతం నగర జనాభాతో వ్యాపార సంస్థలు రోజురోజుకు విస్తరించాయి.

ఇందూరు ఎంత వేగంగా విస్తరిస్తోందో అంతే వేగంగా ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. ఆ సమస్యను పరిష్కరించే వారు కరువయ్యారు. నగర జనాభా సుమారు 4.5 లక్షల వరకు ఉంటుంది. నిత్యం వేలకు పైగా వాహనాలు తిరుగుతాయి. ప్రధాన రోడ్లపైనే తోపుడు బండ్ల వారు వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో వాహనదారులు రోడ్లపైనే ఆపి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది.

రద్దీ ప్రాంతాల్లో తోపుడు బండ్లతో ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పలుచోట్ల వాహనాలు ఢీకొన్న ఘటనలు ఉన్నాయి. మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు తోపుడు బండ్లను తొలగించి, వాహనాదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని నగర వాసులు కోరుతున్నారు.

రద్దీ ప్రాంతాలు ఇవే..

నగరంలోని బస్టాండ్‌కు రెండు వైపుల కొందరు రోడ్లను ఆక్రమించి పండ్ల దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నా ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రెండు వైపులా ఆటోలు నిలిచి ఉండటంతోపాటు తోపుడు బండ్లు రోడ్లపై ఉంచడంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఖలీల్‌వాడి, రైల్వేస్టేషన్, దేవిటాకీస్‌రోడ్డు, గాంధీ చౌక్, పిక్చర్ ప్యాలెస్ రోడ్డు, ఎల్లమ్మగుట్ట, ప్రగతినగర్, దేవిటాకీస్, నెహ్రూపార్క్, కంఠేశ్వర్, మెడికల్ కాలేజీ భవనం ప్రక్కన, వీక్లీమార్కెట్ వెళ్లే దారిలో పలువరు రోడ్డుపైనే బట్టల దుకాణాలు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తోపుడు బండ్లతో రోడ్లపై వ్యాపారాలు చేసే వారికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని నగర ప్రజలు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జాయింట్ ఆపరేషన్ చేయాలి

మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు కలిసి జాయింట్ ఆపరేషన్ చేస్తే తోపుడు బండ్లు తొలగించడానికి అవకాశం ఉంటుంది. తోపుడు బండ్లను తొలగించే ముందు మున్సిపల్ అధికారులు వారికి స్థలం కేటాయించాలి. ఈ అంశంపై మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– ప్రసాద్, ట్రాఫిక్ సీఐ, నిజామాబాద్

న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌గౌడ్

ఖలీల్‌వాడి : న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఉండాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్‌మోహన్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాది ఎర్రబాపు హత్యను నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు మంగళవారం తెలిపారు. జిల్లా కోర్టులోని బార్ సమావేశపు హాల్‌లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మృతుడు ఎర్రబాపుకు నివాళులు అర్పించారు. హత్యకు నిరసనగా కోర్టు విధులకు దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎర్రబాపు హత్యపై సమగ్ర విచారణ చేపట్టి హంతకులను చట్టం ఎదుట నిలబెట్టాలన్నారు. హత్యల పరంపర ఆగాలంటే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం ఉండాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టరూపం దాల్చడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో వసంత్‌రావు, పెండం రాజు, దొంపాల్ సురేశ్, దీపక్, రాజేందర్, విఘ్నేశ్, పడిగెల వెంకటేశ్వర్, బిట్లా రవి, పిల్లి శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

కేసులు ఎత్తేయాలనడం శుభసూచకం

సుభాష్‌నగర్: మంచిప్ప రిజర్వాయర్‌ను వ్యతిరేకించిన రైతులు, గ్రామస్తులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలని అసెంబ్లీలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రస్తావించడం శుభసూచకమని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొట్కూరి తిరుపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు రైతులపై నమోదైన కేసులన్నీ ఎత్తేస్తామని ప్రకటించిందని, 15 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపలేదన్నారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ కోర్టుల చుట్టూ తిరగడం చాలా వ్యయంతో కూడుకున్నదని, అలాగే సమయం కూడా వృథా అవుతుందని తెలిపారు. భూపతిరెడ్డి చొరవ తీసుకుని కేసులను ఎత్తేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


గడ్కోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ జనార్దన్‌రెడ్డి

సిరికొండ: మండలంలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాల్లో హొన్నాజీపేట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ జనార్దన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఏవో నర్సయ్య, సీఈవో గంగ నర్సయ్య, డైరెక్టర్లు సుభాష్‌రెడ్డి, నరేందర్, వీడీసీ చైర్మన్ రవీందర్‌గౌడ్, భానుచందర్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం దొరుకుతుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజర భూమయ్య అధ్యక్షతన రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు నిర్వహించారు. ముందుగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు హేమంతరావు, పశ్య పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు. రైతుల పోరాటాలతోనే రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేశారన్నారు. మోదీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటైనా పసుపు పంటకు మద్దతు ధర కల్పించడంలో ఎంపీ అర్వింద్ విఫలమయ్యారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా హేమంతరావు, పశ్య పద్మ మాట్లాడుతూ.. పసుపు, మిర్చి, వరి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. ఇటీవల వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పి సుధాకర్, వై ఓమయ్య, రాజిరెడ్డి, రాజేశ్వర్, నర్రా రామారావు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో రెండు రోజుల జైలు

మోపాల్: మోపాల్ పీఎస్ పరిధిలో ఇటీవల డ్రంకన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మోస్రా మండలం గోవూర్ గ్రామానికి చెందిన బొద్దుల అర్జున్‌కు నిజామాబాద్ ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి నూర్జహాన్ బేగం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ మంగళవారం పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిరికొండలో ఏడుగురికి..

సిరికొండ: మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి ఆర్మూర్ కోర్టు న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించారని ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన గంగారాం, రాజేందర్, తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన లింబాద్రి, రాజు, ధర్పల్లికి చెందిన శ్రీనివాస్, ఇందల్‌వాయికి చెందిన సంపత్, దుబ్బాకకు చెందిన గోపిలకు జడ్జి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ధర్పల్లిలో ఒకరికి..

ధర్పల్లి: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షను నిజామాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ధర్పల్లి శివారులో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలో హొన్నాజీపేట్‌కు చెందిన వ్యక్తి పట్టుబడ్డాడు. పోలీసులు జడ్జి ఎదుట హాజరు పర్చగా జడ్జి అతడిని రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి


ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌ల ద్వారా విధులు నిర్వహించాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం బల్దియా కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్‌ల్లో ఈ విధానం రద్దుచేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఇంజినీరింగ్ సెక్షన్‌లోని వాటర్ సప్లై, ఫిల్టర్ బెడ్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్స్, శానిటేషన్ విభాగంలో డ్రైవర్స్, జవాన్లు, స్వీపర్లు, పీహెచ్ వర్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్ వైజర్స్, బిల్ కలెక్టర్స్ తదితర అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు ఇవ్వవద్దన్నారు. బల్దియాకు రూ.30 లక్షల నిధులు వృథా అవుతున్నాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో 14 సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులున్నాయని, అందులో 434 మంది గ్రూపు సభ్యులున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, మురళి, ఎల్లయ్య, నవీన్, సాయిలు, ప్రశాంత్, అనిల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

దేశ్‌పాండే సేవలు అభినందనీయం


విద్యార్థులతో ఫాండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు

నిజామాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్లంతో పాటు ఇతర జీవన విలువలు నేర్పడం అభినందనీయమని గుండారం ఉన్నత పాఠశాల హెచ్ఎం అమర్‌నాథ్ మంగళవారం అన్నారు. గత ఆరేళ్లుగా నిర్విరామంగా నడుస్తున్న దేశ్‌పాండే ఫౌండేషన్ స్కిల్ ఇన్ విలేజ్ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమాన్ని ఆరేళ్లుగా విజయవంతంగా నిర్వహిస్తున్న పూజను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు భానుప్రసాద్, రూప, మౌనిక, సువర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వచనాలయంపై దృష్టి సారించాలి


కలెక్టర్‌తో కోనేరు సాయికుమార్, సాయిలు

నిజామాబాద్‌అర్బన్: బాపూజీ వచనాలయంపై దృష్టి సారించాలని కోరుతూ వచనాలయ పరిరక్షణ సమితి సభ్యులు కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వచనాలయ పరిరక్షణ పోరాట సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్, సభ్యులు బంగారు సాయిలు, రాజేందర్, రవి మాట్లాడుతూ.. గతంలో అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన కరువైందన్నారు. 8 దశాబ్దాలుగా కిరాయిల ద్వారా వచ్చిన రూ.80 లక్షలను డిజిటల్ లైబ్రరీ నిర్మాణం పేరుతో ప్రస్తుత అధ్యక్షుడు ఢిల్లీ భక్తవత్సలం ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిపై తక్షణం విచారణ చేయాలని పాలకవర్గాన్ని రద్దు చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం


విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

సిరికొండ: మండలంలోని కొండూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముంబైకి చెందిన బ్లూ యాండర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ సంస్థ ద్వారా విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లను నిర్మించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిసిన సంస్థ నిర్వాహకులు రూ. ఐదు లక్షల వ్యయంతో వాటిని నిర్మించారు. మరుగుదొడ్లను ఐఏహెచ్‌వీ కో ఆర్డినేటర్ మనీశ్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వర్క్ కోఆర్డినేటర్లు అన్నం మహేశ్, మగ్గిడి నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,500	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	83,527	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	4	8	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	70	120
మెంతికూర	30	50	చామగడ్డ	50	75
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	కోర్ట్ 1.40, 7.30, 10.30
ఆర్టిస్ట్(తెలుగు)-4.35	
స్క్రీన్-2	ఎవడే సుబ్రమణ్యం 10.50, 4.30
పెళ్లికాని ప్రసాద్ 1.40, 7.30	
స్క్రీన్-3	ఎవడే సుబ్రమణ్యం(తెలుగు)-1.30
ఆర్టిస్ట్(తెలుగు)-7.30-సలార్-పార్ట్-1(తెలుగు)-10.20	
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	ఛావా 10.00, 4.45, 10.45
అనగనగా ఆస్ట్రేలియాలో-1.20 షణ్ముక-8.05	
స్క్రీన్-2	కోర్ట్-10.05, 4.30, 7.35, 10.40 ఛావా(హిందీ)-1.10
స్క్రీన్-3	కిస్ కిస్ కిస్సిక్-11.00, 7.30 షణ్ముఖ-1.50 - ఆర్టిస్ట్-4.30, 10.20
స్క్రీన్-4	సలార్-పార్ట్-1-10.20, 4.25,
10.30	పెళ్లికాని ప్రసాద్-1.50, 7.55
లలితామహల్ కోర్ట్, దేవి	పెళ్లికానిప్రసాద్
నటరాజ్ షణ్ముఖ, విజయ్	సలార్

ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం ఎంతో గొప్ప


రాజేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు ఉపాధి కోరుకునే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం గొప్ప విషయమని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కళాశాలలో మంగళవారం ఎంటర్ పెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. యువతకు పోటీ ప్రపంచానికి ధీటుగా నిలబడాలని ప్రిన్సిపాల్ అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించిన రిసో ర్స్‌పర్సన్ రాజేశ్‌కుమార్ యాదవ్‌ను అ ధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ రంజిత, వినయ్‌కుమార్, రజిత, సుమన్, సంతోష్, సతీశ్, ప్రియాంక, మౌనిక, సౌందర్య, గంగలత, శాంతిశ్రీ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను నిత్యం పారాయణం చేయాలి


సామూహిక పారాయణం చేస్తున్న ప్రతినిధులు

నిజామాబాద్‌రూరల్: భగవద్గీతను నిత్యం పారాయణం చేయాలని ప్రముఖ వేదపండితుడు గోసాం దత్తు శాస్త్రి అన్నారు. మంగళవారం బ్రాహ్మణ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముబారక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక పంచ సూక్త పారాయణం నిర్వహించారు. ఉపనిషత్తుల సారమైన భగవద్గీతను నిత్యం పారాయణం చేయాలన్నారు. వేద పఠనం వల్ల దేహ శుద్ధి, ఆత్మ శుద్ధి కలిగి మానవులు చైతన్య వంతులు అవుతారని అన్నారు. సంస్కృతి పరిరక్షణకు వేదాలు జీవన ఆధారమని వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ వట్టల్ వార్, మచ్చ వెంకటేశం, మారుతీ జోషి, ప్రమోద్ హర్గే, మనోహర శాస్త్రి, అప్పాల కిష్టయ్య, వేలేటి దుర్గాప్రసాద్, చంద్రశేఖర శర్మ, శశికాంత్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.